
నేటి దినపత్రిక
# సూర్య
18 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శనివారం | 05 ఏప్రిల్ 2025 | పేజీలు 8

పేదల ఇళ్ల నిర్మాణాల్లో
రూ.కోట్లు దోచుకున్న
# ఏ ఒక్కరినీ వదలిపెట్టం !

- అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం
- కాంట్రాక్టర్ల ఆస్తుల నుంచి రికవరీ చేసైనా పేదల ఇళ్లు నిర్మిస్తాం
- రాష్ట్రవ్యాప్తంలో పేదలకు 10లక్షల ఇళ్లు నిర్మించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
- సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం
- మే, జూన్ నెలల్లో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ
- రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి
- వరిగొండ, పొదలకూరులో లేఅవుట్లను పరిశీలించిన మంత్రి

**రూ.120 కోట్లు కాజేశారని విజిలెన్స్ విచారణలో తేలింది**

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :**

గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన పేదల ఇళ్ల నిర్మాణాల్లో కోట్లాది రూపాయలు దోచుకున్న ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. శుక్రవారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డితో కలిసి తోటపల్లి గూడూరు మండలం వరిగొండలో, పొదలకూరు సమీపంలోని చిట్టేపల్లి తిప్ప వద్ద హౌసింగ్ లేఅవుట్లను మంత్రి పార్థసారథి, గృహ నిర్మాణశాఖ ఎండి రాజబాబు పరిశీలించారు. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి లబ్ధిదారులతో ముఖాముఖిగా మాట్లాడి పలు సమస్యలను తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి తాము నష్టపోయామని, తమ అకౌంట్లో పడిన డబ్బులను కూడా -మిగతా 2లో

ఎక్సైజ్ పోలీసుల తనిఖీల్లో..

# 20 కేజీల గంజాయి స్వాధీనం


**డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు వెల్లడి**



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** నిబంధనల విరుద్ధంగా గంజాయిని తరలిస్తుండటంతో ఎక్సైజ్ పోలీసులు నిఘా పెంచారు. డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు అసిస్టెంట్ కమిషనర్ దయాసాగర్, జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వెంకటాచలం టోల్‌ప్లాజా వద్ద తనిఖీలు నిర్వహించారు. ఆర్టీసీ బస్సులు అక్రమంగా తరలిస్తున్న గంజాయి ముఠా సుందర్ పాండి, నేతాజీ, కుమార్ అనే వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 20 కేజీల 200 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. నిబంధనలు విరుద్ధంగా గంజాయిని తరలిస్తే కఠిన చర్యలు తప్పవని డీసీ హెచ్చరించారు. తనిఖీలలో ఎక్సైజ్ పోలీసులు పాల్గొన్నారు.

మంత్రి పార్థసారథికి ఎమ్మెల్యే ప్రశాంతమ్మ

# ఆత్మీయ ఆహ్వానం



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రాష్ట గృహ నిర్మాణ, ప్రజా సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఎమ్మెల్యే ప్రశాంతి ఆత్మీయ అతిధ్యం స్వీకరించి తేనిటీ విందుకు హాజరయ్యారు. శుక్రవారం నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్‌లోని వీపీఆర్ నివాసానికి విచ్చేసిన మంత్రి పార్ధ సారధికి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పుష్పగుచ్ఛంతో సత్కరించి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఇంట మంత్రి అల్పాహార విందు ఆరగించారు. ఈ తేనీటి విందులో ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి, కావ్య కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# పేదోళ్ల సొంతింటి కల సాకారం చేయండి

- అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసి విద్యుత్, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పించండి
- ఎస్సీ, ఎస్టీ, బీసీల కోసం అదనంగా 10 వేల ఇళ్లు కేటాయించండి
- ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్దిదారుల బకాయిలు చెల్లించండి
- గృహ నిర్మాణ శాఖ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

కోవూరు నియోజకవర్గం పరిధిలో ఇళ్ళు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కోరారు. శుక్రవారం నెల్లూరు నగరంలోని జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్ధసారధి సమక్షంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఆమె కోవూరు నియోజకవర్గ పరిధిలోని గృహ నిర్మాణ సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో అప్పులు చేసి ఇళ్ళ నిర్మాణం పూర్తి చేసుకున్న 869 మంది లబ్దిదారులకు చెల్లించాల్సిన 2 కోట్ల 84 లక్షల 90 వేల బకాయిలు త్వరగా చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. కోవూరు నియోజకవర్గంలో -మిగతా 2లో

# జయభారత్ హాస్పిటల్‌కు రూ.2 లక్షలు విరాళం



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** జయభారత్ హాస్పిటల్‌లో బెజవాడ రామచంద్రారెడ్డి కంటి విభాగం ద్వారా పేదలకు చేస్తున్న ఉచిత కంటి ఆపరేషన్స్ చేస్తున్న 'నేత్ర రక్ష సేవా పథకం'కు బెజవాడ రామచంద్రారెడ్డి మనమడు సునీల్ కన్‌స్ట్రక్షన్ అధినేత బెజవాడ సునీల్ చంద్రారెడ్డి, వారి ఉమ సింహపురి వైద్య సేవా సమితి చైర్మన్ ద్వారా రూ.2 లక్షల చెక్‌ను కోశాధికారి గుర్రం సుధాకర్‌కు అందజేశారు. సీతారామిరెడ్డి మాట్లాడుతూ.. గతంలో కూడా వీరు తండ్రి బెజవాడ కృష్ణారెడ్డి కంటి ఆపరేషన్స్, వైద్య పరికరాలకు కోసం విరాళం అందజేశారని గుర్తు చేశారు. వీరు అందచేసిన విరాళంతో 100 మంది -మిగతా 2లో

దివ్యాంగులకు ఉపకరణాలు అందజేసిన

# రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి

11 మంది దివ్యాంగులకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా బ్యాటరీ ట్రై సైకిల్స్ ఉపకరణాలు పంపిణీ చేశారు.

వివరాలు 02లో



# అమరావతి లిటిల్ చాంప్స్‌లో గ్రాడ్యుయేషన్ డే



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని అమరావతి లిటిల్ చాంప్స్‌లో యుకేజీ (అప్పర్ కిండర్ గార్డెన్) తరగతి పిల్లల గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు వారి మొదటి విద్యాస్థాయిని విజయవంతంగా పూర్తి చేశారు. పిల్లలు ఆకర్షణీయమైన నృత్యాలు, పాటలు, నాటకాలు మరియు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. పిల్లల ప్రతిభను ప్రదర్శించే వివిధ కార్యక్రమాలు అందరినీ మెప్పించాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సురేష్, పిల్లలు, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. అనంతరం గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు, బహుమతులను పిల్లలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు
# దరఖాస్తు చేసుకోండి

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా స్వీకరిస్తున్నట్లు అనంతసాగరం మండల ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్ శుక్రవారం తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఆసక్తిగల వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఏప్రిల్ 11వ తేదీ నుండి ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభ మవుతుందని, కార్పొరేషన్ రుణాల ద్వారా సామాజిక వర్గానికి చెందిన వారికి ప్రభుత్వం ఆర్థిక చేయూత కల్పించనున్నట్లు అందుకు సంబంధించి ఇప్పటికే మార్గదర్శకాలను విడుదల చేసినట్లు ఆయన తెలిపారు.

## దివ్యాంగులకు ఉపకరణాలు అందజేసిన
## రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ ఎంపీడీవో కార్యాలయంలో సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో 11 మంది దివ్యాంగులకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా బ్యాటరీ ట్రై సైకిల్స్ ఉపకరణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమంకు నిరంతరం కృషి చేస్తోందన్నారు. దివ్యాంగులను మరింతగా ఆదుకునేందుకు తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఇటీవల కాలంలో దివ్యాంగులకు ఎన్నో సేవలు అందించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతోపాటు ఎంపీకి తన కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బూడిద విజయ్ కుమార్, సమగ్ర శిక్ష ఏపీసీ వెంకటసుబ్బయ్య, ఎంపీడీవో శైలేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## జయభారత్ హాస్పిటల్‌కు రూ.2 లక్షలు విరాళం

*(మొదటి పేజీ తరువాయి)*

పేదవారికి ఉచితంగా ఆపరేషన్స్ చేస్తామని తెలిపారు. దాతలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్ గురుప్రసాద్ పాల్గొన్నారు.

# పేదల ఇళ్ల నిర్మాణాల్లో కోట్లు దోచుకున్న ఏ ఒక్కరినీ వదిలిపెట్టం

*(మొదటి పేజీ తరువాయి)*

సంతకాలు పెట్టించుకుని తీసుకున్నారని.. పని చేయకుండానే బిల్లులు పెట్టి డబ్బులు కాజేశారని, ల్యాండ్ లెవెలింగ్ పేరుతో కోట్ల రూపాయలు కాజేశారని, స్టీలు, సిమెంటు, కిటికీలు, తలుపులు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టారని, తమకు ఇల్లు కట్టించకుండా అన్ని విధాలుగా మోసం చేశారని మంత్రి ఎదుట పలువురు లబ్ధిదారులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం పేదల ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి గృహ నిర్మాణ పథకాన్ని అభాసుపాలు చేసిందన్నారు. నెల్లూరు జిల్లాలో మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే ఫిర్యాదుల మేరకు గత ప్రభుత్వం నిర్మించిన ఇళ్ల నిర్మాణాలపై విజిలెన్స్ ఎంక్వయిరీ వేశాం.. ఈ ఎంక్వయిరీలో 120 కోట్ల మేర అక్రమాలు జరిగినట్లు గుర్తించినట్లు మంత్రి పార్థసారథి తెలిపారు. పేదల ఇళ్ల నిర్మాణాల్లో కోట్లాది రూపాయల దోచుకున్న ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఇళ్ల నిర్మాణాలను నాశిరకంగా నిర్మించి, నిరుపేదలు, అమాయకులైన గిరిజనులను మోసం చేసి దోచుకున్న కాంట్రాక్టర్లు, గత ప్రభుత్వ నాయకులపై క్రిమినల్ కేసులు పెట్టి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికే చాలా మంది కాంట్రాక్టర్లపై కోర్టుల్లో కేసులు వేశామని చెప్పారు. రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం దోచుకున్న డబ్బును తిరిగి రికవరీ చేసి, పేదలకు నాణ్యత గల ఇల్లు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రూ.2.50 లక్షలు పేదల ఇళ్లకు మంజూరు చేసి పెద్ద



ఎత్తున ఎన్టీఆర్ గృహ నిర్మాణాలను నిర్మించినట్లు చెప్పారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం కేవలం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 1.80 లక్షల నిధులను మాత్రమే ఖర్చు చేసి, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదని చెప్పారు. హౌసింగ్ పథకాన్ని ఒక దోపిడీ పథకంగా మార్చేశారని, పేదల కడుపు కొట్టారని మంత్రి పార్థసారథి మండిపడ్డారు. గత ప్రభుత్వ అవినీతిలో హౌసింగ్ అధికారుల పాత్ర కూడా ఉందని, వారిపై కూడా విచారించి కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. ఒక ఇంజనీరింగ్ ఏజెన్సీ ద్వారా అన్ని లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాల నాణ్యత ప్రమాణాలను అంచనా వేయించి, ఆ సంస్థ నివేదిక మేరకు నాణ్యత గల నిర్మాణాలు ఉంటే కొనసాగిస్తామని, లేకుంటే బేస్మెంట్లను పగలగొట్టి మళ్లీ నాణ్యత ప్రమాణాలతో పేదలకు ఇళ్ళను నిర్మించి ఇస్తామని చెప్పారు. గత ప్రభుత్వ నాయకులు నిరుపేదలైన అమాయకులను దోచుకోవడం చాలా దారుణమని దౌర్భాగ్యమని, ఇంతకంటే నీచమైనది ఏదీ లేదన్నారు. అక్రమాలకు పాల్పడిన కాంట్రాక్టర్లు స్వచ్ఛందంగా తమ తప్పులను ఒప్పుకుని నాణ్యతగా ఇళ్లను నిర్మించేందుకు ముందుకు వస్తే మంచిదని, లేకుంటే వారి ఆస్తుల నుంచైనా రికవరీ చేసి నిరుపేదల ఇల్లు పూర్తి చేస్తామని చెప్పారు. పేదల ఇళ్ల నిర్మాణాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఇప్పటికే ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు ఎస్సీలు, బీసీలకు 50వేలు, ఎస్టీలకు 75 వేల అదనపు సహాయాన్ని మంజూరు చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఈ ఐదేళ్ల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల ఇళ్ల నిర్మాణాలు అర్హత ఉన్న పేదలందరికీ నిర్మించి ఇవ్వాలన్నదే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా మంత్రి పేర్కొన్నారు. ఈ మార్చి నుంచి నూతన ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న 1.50 లక్షల రూపాయలకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు మొత్తం రూ.2.50 లక్షలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఇళ్ల నిర్మాణాలకు ఇసుకను ఉచితంగా అందజేస్తామని చెప్పారు. డ్వాక్రా మహిళా సంఘాలకు అదనంగా రుణ సౌకర్యం కూడా కల్పిస్తామని చెప్పారు. అలాగే పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు చొప్పున పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని చెప్పారు. ఇప్పటికే పెద్దఎత్తున సామాజిక పింఛన్లు, అన్నక్యాంటీన్ ద్వారా పేదలకు ఆహారం, ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్న మంత్రి, మే, జూన్ నెలల్లో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేయనున్నట్లు చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలతో పాటు మన బిడ్డల భవిష్యత్ గురించి ఆలోచన చేస్తూ చదువున్న ప్రతి ఒక్కరికీ ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నట్లు చెప్పారు.

## గృహ నిర్మాణాల్లో అక్రమాలకు పాల్పడిన వారిని శిక్షించే వరకు పోరాటం ఆగదు : సోమిరెడ్డి

సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ఇల్లు నిర్మించకుండానే అమాయకులైన గిరిజనుల నుంచి వేలిముద్రలు వేసుకుని డబ్బులు దోచుకున్నారన్నారు. పదికాలాల పాటు పేదలు నివసించే ఇళ్లను నాశిరకంగా నిర్మించారని, బెస్మెంటును కూడా పిల్లర్లు లేకుండా, చాలా తక్కువ లోతులో నిర్మించారని, ఇలా ఇల్లు కడితే అది కూలిపోవడం ఖాయమన్నారు. ఈ ఇళ్ల నిర్మాణాలను చూస్తుంటే కడుపు మండిపోతుందన్నారు. గత ప్రభుత్వ పాలకులు మాత్రం కోట్లాది రూపాయల ఖరీద్కైన భవంతులు నిర్మించుకున్నారని, పేదలు నివసించే ఇళ్లను మాత్రం పట్టించుకోలేదన్నారు. గ్రావెల్ తోలకుండానే చదునుచేసినట్లు కోట్లాది రూపాయలు కాజేశారన్నారు. ఇళ్ల నిర్మాణాల కోసం తమ ప్రభుత్వం ప్రకటించిన ఎస్సీ, బీసీ, ఎస్టీలకు అందిస్తున్న అదనపు ఆర్థిక సాయాన్ని అర్హులకే అందించాలని, గత ప్రభుత్వ బినామీలకు ఇవ్వకుండా చూడాలని మంత్రి పార్థసారథిని కోరారు. పేదల ఇళ్ల నిర్మాణాల్లో అక్రమాలకు పాల్పడిన కాంట్రాక్టర్లను, గత ప్రభుత్వ నాయకులను హౌసింగ్ కాలనీల ముందు దోషులుగా నిలబెట్టి పిల్లర్లు లేకుండా, నాసిరకంగా ఇళ్లు ఎందుకు కట్టారో లబ్ధిదారుల సమక్షంలో నిలదీయాలని, కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే చాలా మంది గృహ నిర్మాణశాఖ అధికారులు లక్షల్లో జీతాలు తీసుకుంటూ పేదల ఇళ్ల నిర్మాణాల పట్ల నిర్లక్ష్యం వహించారని, భారీగా అక్రమాలకు పాల్పడ్డారని ఎమ్మెల్యే మండిపడ్డారు. గృహనిర్మాణాల్లో అక్రమాలకు పాల్పడిన వారిని శిక్షించే వరకు తన పోరాటం ఆగదని సోమిరెడ్డి స్పష్టం చేశారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ వేణుగోపాల్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ వెంకటరమణ, హౌసింగ్ ఈఈ మోహన్‌రావు, డిఇ జకీర్, పలువురు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పేదోళ్ల సొంతింటి కల సాకారం చేయండి



*(మొదటి పేజీ తరువాయి)*

2,502 ఇళ్ళు నిర్మించేందుకు అగ్రిమెంట్ చేసుకున్న 30 మంది కాంట్రాక్టర్లు ఐదేళ్లలో కేవలం 640 ఇళ్లు మాత్రమే పూర్తి చేశారన్నారు. సకాలంలో పనులు చేయని పాత కాంట్రాక్టర్లను తొలగించి కొత్త కాంట్రాక్టర్ల ద్వారా మిగిలిన 1,862 ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసి లబ్దిదారులకు అందివ్వాలన్నారు. ప్రధానమంత్రి ఆవాజ్ యోజన 2.0 పథకంలో భాగంగా 8,900 మంది దరఖాస్తు చేసుకొని ఉన్నారన్నారు. ఎస్సీ, ఎస్టీలతో పాటు బీసీలు అధిక సంఖ్యలో ఉన్న కోవూరు నియోజకవర్గానికి అదనంగా మరో 10 వేల ఇళ్ళను మంజూరు చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మంత్రి పార్ధసారధిని కోరారు. డెల్టా ఏరియా కావడంతో చాలా చోట్ల ప్రభుత్వ స్థలాల కొరత ఉందని, అటువంటి ప్రాంతాలలో ప్రైవేట్ భూమి కొనుగోలు చేసి ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ఆమె మంత్రి దృష్టికి తెచ్చారు. ప్రభుత్వ కాలనీలలో రోడ్లు, విద్యుత్, తాగునీటి సదుపాయాలు కల్పించాలన్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచనతో స్పందించిన మంత్రి పార్ధసారధి ప్రభుత్వ గృహ సముదాయాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్, ఉదయగిరి, కావలి, సర్వేపల్లి ఎమ్మెల్యేలు కాకర్ల సురేష్, కావ్య కృష్ణారెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డితో పాటు జిల్లా హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

## జగజ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు నేడే

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం దివంగత భారత మాజీ ఉప ప్రధాన మంత్రి బాబూ జగజ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను నిర్వమిస్తామని కమీషనర్ సి.గంగాప్రసాద్ పేర్కొన్నారు. ఉదయం 8గంటలకు కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు తదితరులందరూ ఈ కార్యక్రమానికి తరలిరావాలని గంగాప్రసాద్ కోరారు. దేశానికి అనేక సేవలందించిన జగజ్జీవన్‌రామ్ చిరస్మరణీయుడని, ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని గంగాప్రసాద్ పేర్కొన్నారు.

# దర్గా, శ్మశానవాటికలో మౌళికవసతులు కల్పించాలి : ఆవాజ్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణం లోని శ్రీ సుల్తాన్‌షాహిద్ దర్గా, శ్మశానవాటికలో కనీస మౌళికవసతులు కల్పించాలని ఆవాజ్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. మౌళిక వసతులు, ఇతరత్రా సమస్యల పరిష్కరిం చాలంటూ శుక్రవారం ఆవాజ్ కమిటీ ఆధ్వర్యం లో దర్గావద్ద ధర్నా నిర్వహించారు. ఈ సంద ర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గత సంవ త్సరం జూలైలో మూడురోజుల పాటు జెసిబితో పెకలించిన కంపచెట్లను ఇప్పటికీ తొలగించ లేదన్నారు. వెంటనే ఆ చెట్లను తొలగించాలని, శ్మశానవాటికలో అంతర్గత రోడ్లు ఏర్పాటు చేయాలని, విద్యుత్‌సౌకర్యం కల్పించాలని, అపరిశుభ్రంగా ఉన్న మరుగుదొడ్లను తొలగించి నూతనంగా నిర్మించాలని, దర్గాపరిసరాలను శు భ్రపరచాలని, గత 12సంవత్సరాలుగా వక్ఫ్‌బోర్డు రూమలుద్వారా వస్తున్న ఆదాయ వివరాలు తెలపాలని, దర్గాలో ముజావర్, స్వీపర్ల జీతాలు పెంచాలని, స్వీపర్లకు 8గంటల




పనివిధానం అమలుచేయాలని ఆవాజ్‌కమిటీ మండల కార్యదర్శి పి.యస్దాని డిమాండ్ చేశారు. వెంటనే చర్యలు లేకుంటే ముస్లింలను చైతన్యపరిచి సుల్తాన్‌షాహిద్ దర్గా, శ్మశానవాటిక కమిటీని ఏర్పాటు చేసుకొని వక్ఫ్‌బోర్డుకు చెల్లించాల్సిన నగదును నిలిపివేస్తామని, ఆనగదుతోనే కమిటీ ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించుకుంటామని యస్దాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్‌కమిటీ సభ్యులు షేక్ సంధాని, పి.మస్తాన్, షేక్ ఖలీల్, షేక్ ఖాజారహమతుల్లా, షేక్ సుల్తాన్, షేక్ మస్తాన్, షేక్ రిజ్వాన్, సయ్యద్ చాంద్‌బాషా, దర్గా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ వాహనాలను నిబంధనల మేరకు నడపాలి




## ఎంవిఐ పి.రాములు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పాఠశాలల వాహ నాలను తుచతప్పకుండా నియమావళి మేరకు నడపాలని ఆత్మకూరు మోటార్‌వెహికల్ ఇన్స్ పెక్టర్ పి.రాములు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన జిల్లా డీటీసీ ఆదేశాలమేరకు పాఠశా లల, కళాశాలల వాహనాలను పరిశీలించడం, డ్రైవర్లకు అవగాహన కల్పించడం తదితర కార్య క్రమాలను నిర్వహించారు. ఆయన విద్యాసంస్థల వ్యాన్‌లు, బస్సులను నిశితంగా పరిశీలించారు. రికార్డులు పరిశీలించారు. వాహన డ్రైవర్ల విధులను పరిశీలించారు. విద్యార్థులనడిగి వాహ నాల రవాణా, డ్రైవర్ల విధుల నిర్వహణ తదితర అంశాలను గురించి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా రాములు మాట్లాడుతూ.. వాహనాలను కండిషన్‌లో ఉంచాలని, అర్హులైన వారిని మాత్ర మే డ్రైవర్లుగా నియమించుకోవాలని, రవాణా చట్టాలను సక్రమంగా పాటించాలని, ట్రాఫిక్ నియమావళిని అనుసరించాలని, డ్రైవర్లు మద్యం సేవించి కానీ, సెల్‌ఫోన్లు మాట్లాడుతూ.. కానీ వాహనాలను నడపరాదని, ప్రశాంతతతో వాహ నాలను నడిపి సురక్షితంగా విద్యార్థులను గమ్యం చేర్చాలని ఎంవిఐ సూచించారు. ఫిట్‌నెస్‌లేని వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులకు ఆగినతరువాత జాగ్రత్తగా ఎక్కాలని, దిగాలని చెబుతూ తగిన అవగాహన కల్పించడంతోపాటు వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. వాహనాలను నిర్లక్ష్యంగా నడిపి పసిపిల్లల ప్రాణాలతో చెలగాటమాడే డ్రైవర్లపై చర్యలు అత్యంత కఠినతరంగా ఉంటాయని రాములు హెచ్చరించారు.

# అనాధచిన్నారికి కంచి ఆర్థికచేయూత

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో తల్లిదండ్రులను కోల్పోయిన 7సంవత్సరాల నాగజ్యోతి అనే చిన్నారికి స్థానిక నిత్యాన్నదాత, శ్రీసాంబశివచారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి ఆర్థికసాయ మందించారు. అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పరమేశ్వరరెడ్డి మున్సిపల్ పరిధిలో ఎవరు మృతిచెందినా ఆ కుటుంబానికి తమ ట్రస్ట్ ద్వారా 10వేల రూపాయల వంతున అందజేస్తున్న విషయం విదితమే. ఈ తరుణంలో ఇటీవల మృతిచెందిన ఆత్మకూరు హజరతయ్య కుటుంబానికి 10వేల రూపాయలు అందించేందుకు వెళ్ళిన సందర్భంగా ఆయన కుమార్తె చిన్నారి నాగజ్యోతికి తల్లి గతంలోనే మృతిచెందారని తెలిపారు. దాంతో స్పందించిన కంచి పరమేశ్వరరెడ్డి ఆ చిన్నారిని ఓదార్చి తనవంతుగా నెలకు 1000రూపాయల వంతున ఏడాదికి 12వేల రూపాయలు అందజేస్తానని ప్రకటించడంతోపాటు రెండు నెలల మొత్తం 2వేల రూపాయలును అందజేశారు. భవిష్యత్తులో కూడా ఆ చిన్నారికి



అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. నిరుపేదలకు సాయమందిస్తున్న కంచి పరమేశ్వరరెడ్డికి అందరూ ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి, అచ్చోలు నారశింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## చిత్తలూరు గ్రామంలో ర్యాలీ

**చేజర్ల, మేజర్‌న్యూస్ :** రైతులు రీ-సర్వేలో పొల్గొని సమస్యలకు పరిష్కారం పొందాలని తహసీల్దార్ బి.మురళి అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిధిలోని చిత్తలూరు గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. సుదీర్ఘకాలంగా, హద్దులు, తదితర సమస్యలకు సర్వేలో వేగంగా పరిష్కారం ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మోదేపల్లి పెంచల నాయుడు,రైతులు స్థానికులు పొల్గొన్నారు.

## శ్రీరామనవమికి అనుమతులు తప్పనిసరి



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ఆదేశాలు, ఆత్మకూరు డిఎస్పి వేణుగోపాల్, సర్కిల్ ఇన్స్పెక్టర్ గంగాధర్ సూచనల మేరకు శ్రీరామనవమి వేడుకల్లో అశ్లీల నృత్యాలు ప్రదర్శిస్తే చర్యలు తప్పవని మర్రిపాడు ఎస్ఐ శ్రీనివాసరావు శు క్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలో జరిగే నవమి ఉత్సవాలలో ఈవెంట్లకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఉత్సవాల్లో భాగంగా రికార్డింగ్ డాన్సులు, అశ్లీల నృత్యాలు, డైమండ్ డబ్బా వంటి అసాంఘిక కార్యక్రమాలు చేపడితే కేసులు నమోదు చేస్తామన్నారు. అలాగే ఉత్సవాలకు బాధ్యతలు ఊహించే కమిటీలు జాగ్రత్తలు వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## ఆత్మకూరు ఎంఈఓగా అనంతలక్ష్మి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండల విద్యాశాఖాధికారిణిగా సి.హెచ్ అనంతలక్ష్మి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయినిగా కొనసాగు తున్న అనంతలక్ష్మిని మండల విద్యాశాఖాధికారిణిగా నియమిస్తూ ఉన్న తాధికారులు ఉత్తర్వులివ్వగా ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఆత్మకూరు ఎంఈవోగా పనిచేస్తున్న నజీర్ ఆరేడు నెలలక్రితం ఉద్యోగవిరమణ గావించగా ఏఎస్‌పేట ఎంఈవో ఎం.జ్యోతిని ఆత్మకూరు ఇన్‌చార్జ్ ఎంఈవోగా ఉన్నతాధికారులు నియమించగా ఆమె కొనసాగుతుండే వారు. కాగా తాజాగా అనంతలక్ష్మిని ఆత్మకూరు ఎంఈఓగా నియమిం చడంతో మండల విద్యావనరుల కేంద్రంలో ఆమె బాధ్యతలు స్వీకరిం చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు ఉపాధ్యాయులు, ఎంఈవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

▸ అశ్లీలప్రదర్శనలు నిషేధం : సీఐ గంగాధర్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** శ్రీరామనవమి ఉత్సవాలను అందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని, ఎలాంటి అశ్లీల కార్యక్రమాలు లేకుండా నిర్వహించాలని ఆత్మకూరు సీఐ జి.గంగాధర్ కోరారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, స్థానిక డీఎస్పీ వేణుగోపాల్ ఆదేశాలమేరకు త్వరలో నిర్వహించుకోనున్న శ్రీరామనవమి ఉత్సవాల నిర్వహణకు ఆయన పలు సూచనలు చేశారు. ఈనెల6వతేదీ నుండి శ్రీరామనవమి ఉత్సవాలు జరుగనున్న విషయం విదితమే. గ్రామాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా ఈవెంట్స్‌కానీ, అశ్లీలనృత్యాల కార్యక్రమాలు కానీ, రికార్డింగ్‌డ్యాన్సులు తదితర సాంస్కృతిక ప్రదర్శలు ఏర్పాటు చేయరాదని ఆయన నిర్వాహకులకు సూచించారు. అశ్లీల ప్రదర్శనలు నిషేధమని, ఎవరైనా ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు. శ్రీరామనవమి ఉత్సవాలను ఎలాంటి వివాదాలు, ఘర్షణలకు అవకాశం లేకుండా భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా సంతోషంగా జరుపుకోవాలని సిఐ గంగాధర్ కోరారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కప్పరాల తిప్ప జాతీయ రహదారి డివైడర్‌పై శుక్రవారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి బిట్రగుంట పోలీసులకు సమాచారం అందించా రు. సమాచారం అందుకున్న బిట్రగుంట ఎస్సై బోజ్యా నాయక్ ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు బులుగు రంగు నైట్ ప్యాంటు ధరించి ఉన్నాడని మృతుడి వయసు సుమారు 30 ఉండవచ్చునని తెలిపారు.మృతికి గల కారణాలు పై విచారణ చేపట్టారు.

# మైపాడు బీసీ కాలనీలో దుర్గన్న భరితంగా సైడ్ కాలువలు

- మైపాడు బీసీ కాలనీలో దుర్గన్న భరితంగా సైడ్ కాలువలు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఆవేదన
- కాంట్రాక్టర్ నిర్లక్ష్యం
- ఇదండీ కూటమి ప్రభుత్వ పరిపాలన



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం మైపాడు బీసీ కాలనీలో శుక్రవారం అధిక సంఖ్యలో మహిళలు మీడియా సమావేశం నిర్వహించి ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణ పనులలో భాగంగా సైడ్ కాలవలు మంజూరైనప్పటికీ వాటిని పూర్తి చేయకుండా రోడ్డు వేయడంతో మురికి నీరు పోయే వీలు లేక ఆ నీరు కాలనీలో చేరి దుర్గంధం వ్యాపించిందని, దీనివల్ల ఆరోగ్యాలు దెబ్బతింటాయని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.కాంట్రాక్టర్ నిర్లక్ష్యం దీనికి కారణమని వారు పేర్కొన్నారు. ప్రధానంగా సైడ్ కాలవల నిర్మాణం పూర్తి చేసి ఆ తర్వాతరోడ్డు నిర్మాణాలు చేపట్టాలని వారు కోరారు. కాలువల నిర్మాణం పూర్తి చేసి మురికి నీరు బయటకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# మంత్రి పార్థసారథిని సన్మానించిన ఆత్మకూరు నేతలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథిని శుక్రవారం ఆత్మకూరుకు చెందిన తెలుగుదేశం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. మంత్రి పార్థసారథి శుక్రవారం నెల్లూరులో పర్యటనకు విచ్చేశారు. రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డికి అత్యంత సన్నిహితుడైన మంత్రి పార్థసారధి ఆయన స్వగృహానికి విచ్చేయగా ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, మండల తెలుగుదేశం ప్రధానకార్యదర్శి కేతా విజయ భాస్కరరెడ్డి, జిల్లా తెలుగుయువత మాజీ ఉపాధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడులు కలిసి శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో వారు మంత్రి పార్థసారథిని ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు తాళ్ళూరు గిరానాయుడు, పుట్టం బ్రహ్మానందరెడ్డి, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, కిలారి సుబ్రహ్మణ్యం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వేదగిరిపై 6 నుండి 16వ తేదీవరకు వార్షిక బ్రహ్మోత్సవాలు

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండ పై వేంచేసియున్న వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం నందు తేదీ 06-05-2025 నుండి 16-05-2025 వరకు జరుగు వార్షిక బ్రహ్మోత్సవాలు సంధర్భంగా శుక్రవారం 'గుంజ' ప్రతిష్ఠ కార్యక్రమం వేద పండుతుల వేద మంత్రోచ్చారణ ల మధ్య వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలకు సంబందిచిన పనులు ప్రారంభించుటకు, ఇతర కార్యక్రమాలకు శుభ సూచికంగా ఈ 'గుంజ' ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని భక్తులు అందరూ బ్రహ్మోత్సవాలలో స్వామి వారిని అమ్మవారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కావాల్సినదిగా ప్రధాన అర్చకులు భాస్కరా చార్యులు, కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కృష్ణమా చార్యులు, అప్పలా చార్యులు, రాఘవా చార్యులు, మురళీధరా చార్యులు, భక్తులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.



## మంత్రి టీజీ భరత్‌ని కలిసిన తటవర్తి



**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్‌ని శుక్రవారం మంత్రి ఛాంబర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కావలి ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు తటవర్తి రమేష్, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ తటవర్తి వాసు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువతో సత్కరించారు. అనంతరం కొద్దిసేపు రాష్ట్ర రాజకీయాల పరిస్థితి గురించి చర్చించుకున్నారు. అనంతరం ఆర్యవైశ్య సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. ఎప్పుడు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. వీరితోపాటు ఆర్యవైశ్య సంఘం కోశాధికారి కంచర్ల కళ్యాణ చక్రవర్తి కూడా ఉన్నారు.

## పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాలెం, ఉదయగిరిలోని పలు అలయాల్లో భక్తులు శుక్రవారం సందర్భంగా శుక్రవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని గండిపాలెంలోని సిద్ధేశ్వరాలయం, దత్తాత్రేయ, అభయాంజనేయ స్వామి శ్రీగంగమ్మ తల్లి, ఉదయగిరి సంతానలక్ష్మి ఆలయాలకు భక్తులు ఉదయాన్నే చేరుకుని పంచామృత, సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఆలయాల అర్చకులు దేవతామూర్తులను ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. మహిళా భక్తులుగోత్రనా మాలతో అర్చనలు చేయించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఉదయగిరి సంతాన లక్ష్మి ఆలయంలో అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.

## ఈదురు గాలులకు నేలకొరిగిన మొక్కజొన్న



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులో శుక్రవారం సాయంత్రం వీచిన ఈదురు గాలులకు చేతికొచ్చిన మొక్కజొన్న పంట నేలకొరిగింది. మండలంలోని బుక్కాపురం తదితర ప్రాంతాలలో సుమారు 90 ఎకరాలలో పంట నేల కొరకు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షం కురవడం ఈదురు గాలులు రావడం ఇప్పటిదాకా కాపాడిన పంట ఒకసారిగా నేలకొరగ డంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఇప్పటివరకు జాగ్రత్తగా కాపాడిన పంట పాడు కావడంతో పెట్టుబడులు ఏ విధంగా తీర్చాలో అర్థం కాని పరిస్థితిలో ఉన్నారు. ఈ పంట ఇంకొక పది రోజుల్లో చేతికి వస్తుందని ఆనందిస్తుండగా ఈ అకాల వర్షం కురవడంతో ఆశలు నిరాశలు అయ్యాయని రైతన్నలు తెలియజేస్తున్నారు. సుమారు ఎకరాకు 50వేల రూపాయలు నష్టం వాటిలినట్లు తెలియజేస్తున్నారు. పంట నేలకూలిపోవడంతో పెట్టిన పెట్టుబడి నేలపాలు అయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అధికారులు పంట నష్టాన్ని పరిశీలించి సహాయం చేయగలరని కోరుతున్నారు.

## ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే ఖఠిన చర్యలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** కావలి సబ్ డివిజన్ పరిధిలో ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే చర్యలు తప్పవని కావలి ఆర్డీఓ వంశీకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం రెవిన్యూ ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో వింజమూరు మండలంలోని కాటేపల్లిలో వాగును ఆక్రమించుకొని సాగు చేస్తున్నారన్న ఫిర్యాదు మేరకు గ్రామానికి వెళ్లి పరిశీలించారు. వింజమూరు బీసీ కాలనీలో పాతూరు చెరువును ఆక్రమించి ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారని విషయంపై పరిశీలించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఇరిగేషన్ మండల సర్వేయర్లు ఆక్రమణలను సర్వే చేపట్టి నివేదిక అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ దేశనాయక్ ఈఈ ఖాన్ డిఈ రమణ రావు జేఈ శ్రీనివాసులు డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు మండల సర్వేయర్లు ఆర్ఐ తదితరులు పాల్గొన్నారు.

## అధికలోడు వరిగడ్డితో పొంచి ఉన్న ప్రమాదం



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలంలో గత కొద్ది రోజులుగా అధిక లోడు వరిగడ్డితో పలు వాహనాలు ప్రయాణాలు సాగిస్తున్నాయి. పలుచోట్ల రహదారులు గోతులమయంతో ఉండడంతో పలుచోట్ల రహదారులపై గోతులు ఉండడంతో ఒకవైపు వాలిపోతూ వెళుతున్న దృశ్యాలు నిత్యం కనిపిస్తున్నాయి. ఎదురుగా ఉన్న ఇతర వాహనాల జాడ కనిపించనంతగా పరిస్థితులు ఉన్నాయి. దీనితో ద్విచక్ర వాహనదారులకు ఇక్కట్లు తప్పడం లేదు. అంతేకాక విద్యుత్ తీగల కు తగిలేలా లోడుతో ఉన్న వాహనాలు దర్శనమిస్తున్నాయి. నేపథ్యంలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని దృష్టి ఏర్పడింది. ఈ తరహా పరిస్థితులపై నియంత్రణ చేపట్టాలని సర్వత్ర కోరుతున్నారు.

# అదాని ఫౌండేషన్ దృష్టికి ముప్పై సమస్యలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** పైనంపురం గ్రామ పంచాయతీ చిన్న గిరిజన సంఘంలో శుక్రవారం సాయంత్రం అదాని ఫౌండేషన్ అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు రమేష్‌తోపాటు మరో ఐదు మంది సిబ్బంది సంఘంలో గిరిజన కుటుంబాలతో మాట్లాడారు. స్థానిక సర్పంచ్ కావలి విజయ్‌కుమార్, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు పెడకాల కాంతారావు గిరిజనుల సమస్యలను ఫౌండేషన్ దృష్టికి తీసుకువచ్చారు. గిరిజన కుటుంబాలు తమకున్న 30 సమస్యలను అదాని ఫౌండేషన్ అధికారులకు వివరించారు. ప్రధానంగా పక్కా గృహాలు నిర్మాణం చేయాలని వేడుకున్నారు. అంతేకాకుండా చర్మ వ్యాధులు ఎక్కువగా ఉన్నాయని గ్రామానికి చర్మ వ్యాధుల నిపుణులను ఏర్పాటు చేసి వైద్యం అందించాలని గిరిజనులు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా విద్యుత్ దీపాలు, పాఠశాల భవనం, విద్యార్థులకు ట్యూషన్ ఏర్పాటు చేయడం, బకింగ్ హామ్ కెనాల్ వద్ద గండ్లు పూడ్చి వేయడం, చెట్లు నాటడం, త్రాగునీటి కుళాయిలు ఏర్పాటు, ప్యాకేజీ ప్యాకేజీ, డ్రైనేజీ కాలువలపై స్లాబ్ ఏర్పాటు చేయడం, కూరగాయలు విత్తనాలు పంపిణీ తదితర అంశాల గురించి గ్రామస్తులు చెప్పగా ఫౌండేషన్ నమోదు చేసుకుంది. ఈ సమస్యలను అదాని కృష్ణపట్నం పోర్టు యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారం చేపడతామని ఫౌండేషన్ హామీ ఇచ్చింది. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో ఈ కార్యక్రమం చేసినట్లు అధికార పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ఈగ కృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభా పాటవ పరీక్షలో విజేతలకు బహుమతులు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు జరిగిన ప్రతిభాపాటవ పరీక్షలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. శుక్రవారం జరిగిన ఇక ఈ ప్రతిభా పరీక్షలలో పంచాయతీ పరిధిలోన మోటచింతలపాలెం ప్రాథమిక పాఠశాలకు చెందిన టీవీ రామచరణ్ ప్రథమ స్థానాన్ని పొందగా వింజమూరు బీసీ కాలనీకి చెందిన ప్రాథమిక పాఠశాల విద్యార్థులు షేక్ షాహిద్ ద్వితీయ సిహెచ్ యస్మిత తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. ఈ విద్యార్థులకు ఎంపీపీ ఐ.మోహన్ రెడ్డి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ వై.రామకృష్ణ యూనియన్ బ్యాంక్ మేనేజర్ శివకుమార్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్ననాటి నుండే విద్యార్థులకు పోటీ పరీక్షల పట్ల అవగాహన కల్పించడం సంతోషకరమైన విషయం అన్నారు. భవిష్యత్తులో పోటీ పరీక్షలు అంటే భయం లేకుండా నిర్భయంగా ఎదుర్కొనడానికి మంచి అవకాశంగా ఉంటుందన్నారు. అంతేకాకుండా పోటీ పరీక్షలు ఎలా ఉంటాయో అనే విషయాన్ని తెలుసుకోగలుగుతారన్నారు ఇలాంటి పరీక్షలను నిర్వహించడం విద్యార్థులకు బంగారు బాట వేయడమేనని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బీఎస్ఆర్ హాస్పిటల్‌లో చిన్నపిల్లల వైద్యవిభాగం ప్రారంభం

- 24 గంటల సేవలు
- ఎండీ డాక్టర్ షకీలా



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని డాక్టర్ బొమ్మిరెడ్డిసుందరరామిరెడ్డి (బిఎస్ఆర్) హాస్పిటల్‌లో చిన్నపిల్లల వైద్యవిభాగాన్ని శుక్రవారం ప్రారంభించామని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏ.షకీలా పేర్కొన్నారు. ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ప్రజావసరాల దృష్ట్యా తమ హాస్పిటల్‌లో చిన్నపిల్లల వైద్యసేవల విభాగాన్ని ప్రానంభించామని, 24గంటల పాటు చిన్నపిల్లలకు వైద్యసేవలందిస్తామని వివరించారు. హైదరాబాదులోని ప్రముఖవైద్యశాల ఫెర్నాండెజ్ హాస్పిటల్‌లో పురిటిపిల్లల, చిన్నపిల్లల వైద్యురాలుగా 12 సంవత్సరాల విశేష అనుభవం కలిగిన డాక్టర్ సిరాజ్‌ఖానంను తమ వైద్యశాలలోని చిన్నపిల్లల వైద్యవిభాగానికి డాక్టర్‌గా నియమించామన్నారు. డాక్టర్ సిరాజ్‌ఖానమ్ ప్రతిరోజూ అందుబాటులో ఉంటారని, 24గంటల పాటు వైద్యసేవలందిస్తారని డాక్టర్ షకీలా వెల్లడించారు. తమ హాస్పిటల్‌లో ఇతర పలు వైద్యసేవలున్నాయని, తాజాగా చిన్నపిల్లల, పురిటిపిల్లల వైద్యసేవలను అధునాతన వైద్యపరికరాలతో అందుబాటులోకి తెచ్చామని ఆమె వివరించారు. ఈసందర్భంగా చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ సిరాజ్‌ఖానమ్ మాట్లాడుతూ తాను 12 సంవత్సరాలుగా హైదరాబాదులోని ఫెర్నాండజ్ హాస్పిట్‌లో చిన్నపిల్లల వైద్యురాలిగా కొనసాగానని, ఎంతో పేరుప్రఖ్యాతులు కలిగిన డాక్టర్ బిఎస్ఆర్ హాస్పిటల్‌లో తాను వైద్యసేవలందించే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నాన్నారు. తాను నిరంతరం 24గంటలపాటు అందరికీ అందుబాటులో ఉంటూ చిన్నారులకు, పురిటిపిల్లలకు వైద్యసేవలందిస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఆర్‌ట్రస్ట్ చైర్మెన్, యువపారిశ్రామిక వేత్త బొమ్మిరెడ్డి తారక్‌నాథ్‌రెడ్డి, హాస్పిటల్ పర్యవేక్షకుడు డాక్టర్ ముజాకిర్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ర్యాబిస్ వ్యాధి నివారణ టీకా



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట మండలం జగదేవిపేట పశు వైద్యశాల పరిధిలోని కొమరిక గ్రామపంచాయతీ నందుఇటీవల వీధి కుక్కలతో గ్రామస్తులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని డాక్టర్ జి.నాగేంద్రకి తెలియజేయడం జరిగింది. ప్రజల కోరిక మేరకు డాక్టర్ జి.నాగేంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం9 గంటల నుండి సాయంకాలం 4.30 గంటల వరకు కొమరిక గ్రామంలో ఉన్నటువంటి అన్ని ప్రాంతాల్లోని 65 వీధి కుక్కలకు ఉచిత రాబిస్ వ్యాధి నివారణ టీకా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలోడాక్టర్. జి.నాగేంద్ర, పంచాయతీ కార్యదర్శి పి. భాస్కర్ రావు, ఎల్ఎస్ఏ కరిముల్లా, ఏహెచ్ ఏ.గీతమ్మ, గ్రామ టిడిపి నాయకులు టి.సుధాకర్ రెడ్డి, ఉమాఫౌండేషన్ నెల్లూరువారి సహకారంతో నిర్వహించారు.

## పీఎంశ్రీ పనులను పరిశీలించిన ఎంఈఓ



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని జడ్పీ హైస్కూల్లో జరుగుతున్న పీఎంశ్రీ పనులను ఎంఈఓ-2 డి.సాయిప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సాయిప్రసాద్ మాట్లాడుతూ.. పీఎంశ్రీ పేస్-1 క్రింద ఎంపికైన ఏఎస్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పీఎంశ్రీ క్రింద పాఠశాలకు వచ్చిన నిధుల వినియోగం గురించి ప్రధానోపాధ్యాయులు వివరించారు. ఈ మేరకు పాఠశాల ఆవరణలో జరుగుతున్న గ్రౌండ్ లెవెలింగ్, ప్లే ఫీల్డ్ క్రింద ఏర్పాటు చేస్తున్న కోర్టులు పర్యవేక్షణ చేశారు. నూతనంగా మంజూరు చేసినటువంటి విద్యార్థులతో ఏర్పడిన స్కౌట్స్, గైడ్స్ యూనిట్స్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి.హరికృష్ణ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, సిఆర్ఎంటి ఎండి రఫీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్‌ను ఎంపిక చేసిన నాసా



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** శ్రీ చైతన్య స్కూల్‌లోని విద్యార్థులు వారిలోని ప్రతిభను రాష్ట్ర నలుమూలాలు దాటి ప్రపంచ అగ్రగామి దేశమైన అమెరికా రాకెట్ లాంచింగ్ సంస్థ, చైతన్య స్కూల్ విద్యార్థులు చేసిన ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టును ఫస్ట్ ప్రైజ్‌గా ఎంపిక చేయడం అభినందనీయంగా ఉందని శ్రీ చైతన్య జనరల్ మేనేజర్ కొండారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా 63 ప్రాజెక్టులను పంపించగా అందులో మొదటి బహుమతిగా వింజమూరు శ్రీ చైతన్య స్కూల్ ఉండడం ఈ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఒక వరంగా భావించవచ్చని ఆయన కొనియాడారు. మట్టిలో మాణిక్యం లాగా ఈ 6 మంది విద్యార్థులు హర్షిత్, వరుణ్ తేజ్, అహ్మద్ ఖాన్, గౌరీ శ్రీ, హిత శ్రీ, గణేష్ కుమార్, లక్ష్మి నరసింహ వారిలోని ప్రతిభను గుర్తించి వారిని ఎంతగానో ప్రోత్సహించి, జిల్లా నలుమూలల వింజమూరు నీ అగ్రగామిగా నిలపడంలో ఉపాధ్యాయుల కృషి ఎంతగానో ఉందని వారు తెలియజేసేరు. జోనల్ కోఆర్డినేటర్ సయ్యద్ బాషా, నాగరాజు, ప్రిన్సిపల్ మమత, నాసా ఇన్‌చార్జ్ షరీఫ్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్నులో 5శాతం రాయితీ : కమిషనర్



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరపాలక సంస్థకు సంబంధించి 2025 -26 ఆర్థిక సంవత్సరానికి ముందస్తుగా ఆస్తి పన్ను చెల్లించిన వారికి ఐదు శాతం రాయితీ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు నగర కమిషనర్ పి నరసింహ ప్రసాద్ తెలిపారు. 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పన్ను మొత్తాన్ని ముందస్తుగా ఏకమొత్తంగా ఏప్రిల్ 30వ తేదీ లోపు చెల్లించిన వారికి 5 శాతం రాయితీ లభిస్తుందన్నారు. ఈ నెలాఖరు లోగా ఆస్తి పన్ను చెల్లించి అసలులో ఐదు శాతం రాయితీ పొందాలన్నారు. ఐదు శాతం రాయితీ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, పనులు చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. పన్నులను నగరపాలక కార్యాలయంలోని పురుసేవ కౌంటర్ వద్ద, వార్డు సచివాలయాల్లోనూ చెల్లించవచ్చని తెలిపారు.

## రోడ్డు మార్గం ఏర్పాటు చేయాలి.. సీఎంకు వినతి



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును సీయం క్యాంప్ కార్యాలయంలో మండలంలోని దిరసమాల గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు మురళి నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలం లోని గుర్రపుతోట నుండి కప్పగుంట కండ్రిగ మీదుగా పాలచురు వరకు ఉన్న అస్తవ్యస్థమైన రోడ్డు ను వెంటనే బాగుచేయాలని వారికీ వినతి పత్రం అందించారు. అదేవిదంగా నాయుడుపేట పూతలపట్టు 71 వ జాతీయ రహదారి గుర్రపుతోట వద్ద అండర్ పాస్ ఏర్పాటు చేయాలని కోరారు.

## ఎమ్మెల్యే చెప్పిన తీరుమారని విద్యుత్ శాఖ అధికార యంత్రాంగం





**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని ఎంఎం విలాసం పంచాయతీ ఎం క్రిష్ణాపురం గ్రామ సమీపంలోని విద్యుత్ ట్రాన్స్ఫర్ కాలి పోతే రైతులు విద్యుత్ అధికారుల చుట్టూ తిరుగుతూ మొరపెట్టుకున్నారు. పట్టించుకోని విద్యుత్తు శాఖ అధికారులు రైతుల పంటపొలాలు ఎండిపోయిన కనికరం చూపని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున విద్యుత్ శాఖ అధికారులు పర్యవేక్షణ ఏది ఎక్కడ లోపం ప్రభుత్వం మారిన మారని యంత్రాంగం స్థానిక ఎమ్మెల్యే వివిఎం థామస్ చెప్పిన కదలిక రాని విద్యుత్ శాఖ యంత్రాంగం విద్యుత్ ట్రాన్స్ఫారం కాలిపోవడంతో వేరుశనగ వరి పంటకు నీరు కట్టలేక పంటలు ఎండిపోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో రైతు వెంకటేష్,

## ఎంపీడీఓపై ఫిర్యాదు



**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** జిల్లా జడ్పీ చైర్ పర్సన్ అరుణమ్మని కలిసిన పారవోలు ఎంపీటీసీ పుల్లూరు శ్రీదేవి, వైసీపీ నేతలు. గత నెల 29 వ తేదిన జరిగిన సర్వసభ సమావేశం కార్యక్రమంలో పాల్గొన్న పారవోలు సెగ్మెంట్ ఎంపీటీసీ పుల్లూరు శ్రీదేవి తన కేటాయించిన సీట్ నుండి అవమానపరిచి పోలీసులు చేత బయట నెట్టేశారు. మండల ఉన్నత శాఖ అధికారుల ముందు జరిగిన అవమానం చాలా బాధాకరం అని ఎంపీడీవోపై ఫిర్యాదు చేసాము అని తెలియ జేసారు. రూరల్ పరిధిలో మహిళా ప్రతినిధికి అవమాన జరగడం చాలా బాధాకరమైన విషయం ఇలాంటి సంఘటన మరో ప్రజా ప్రజా ప్రతినిధులకు జరగకుండా ఆయనపై ఉన్నతాధికారులు కఠిన చరియలు తీసుకోవాలని కోరారు. నాకు జరిగిన అవమానంపై మహిళగా చాలా బాధపడుతున్నాను అని విచారం వ్యక్తం చేసారు.

## పారిశుద్ధ్య చర్యలను పర్యవేక్షించిన ఈఓఆర్డి కృష్ణవేణి



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని లదిగం పెద్ద ఎల్లకుంట్ల పంచాయతీ గ్రామాల్లో జరుగుతున్న పారిశుద్ధ చర్యలను కృష్ణవేణి పర్యవేక్షించారు వేసవిలో గ్రామీణ ఆరోగ్యం పై దృష్టి సారించాలని ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు అధికారులకు ఆమె సూచించారు. ప్రతి ఇంటి వద్ద వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రతను పాటించేలా ప్రజల్లో అవగాహన తేవాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లోని ఓవర్ హెడ్ ట్యాంకులందు నీటి క్లోరినేషన్ క్రమం తప్పకుండా చేయించాలన్నారు త్రాగునీటి సరఫరా సక్రమంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఎవరైనా అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీల కార్యదర్శి పాల్గొన్నారు.

## బోయకొండ గంగమ్మకు రాహుకాల అభిషేకాలు



**చౌడేపల్లిరూరల్ మేజర్‌న్యూస్:** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు శుక్రవారం రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు ఉదయాన్నే అమ్మవారిని అర్చకులు వేద పండితులు వివిధ జలాధి పుష్పాలతో అభిషేకం ప్రత్యేక అలంకరణ గావించారు రాహుకాల సమయంలో అమ్మవారికి విశేష అభిషేకం నిర్వహించారు రాహుకాల అభిషేకంలో అధిక సంఖ్యలో దంపతులు హాజరయ్యారు అనంతరం పాత కళ్యాణ కట్టలో ఉచిత అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు అన్నదానానికి పలమనేరుకు చెందిన నవీన్ అతని మిత్రబృందం కూరగాయలను విరాళంగా అందించారు. ఏకాంబరం ఆలయ అధికార సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

# ఫ్లిప్‌కార్ట్ సమర్థ్ కృషి కార్యక్రమం కింద వర్క్‌షాప్




తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సొసైటీ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్) సహకారంతో భారతదేశపు స్వదేశీ ఇ కామర్స్ మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్ సమర్థ్ కృషి కార్యక్రమం కింద ఒక వర్క్‌షాప్ నిర్వహించింది. ఈ మేరకు సెర్ప్ ఆంధ్రప్రదేశ్‌తో ఫ్లిప్‌కార్ట్ సమర్థ్ కృషి ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) చేసింది. ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ చీఫ్ కార్పొరేట్ అఫైర్స్ ఆఫీసర్ రజనీష్ కుమార్ మాట్లాడుతూ ఈ సదస్సులో రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్ పీఓలు)కు అవసరమైన మార్కెట్ పరిజానం, డిజిటల్ సాధనాలు వారి వ్యాపారాలను విస్తరింప చేయడానికి వ్యూహాలతో సన్నద్ధం చేయడంపై దృష్టి సారించిందన్నారు. ఫ్లిప్‌కార్ట్ ప్రైవేట్ లేబుల్ కిరాణా వ్యాపారానికి సోర్సింగ్ అవకాశాలను కూడా వర్క్‌షాప్ నొక్కి చెప్పిందన్నారు. దీని వలన రైతులు, వ్యవసాయ వ్యాపారాలు జాతీయ మార్కెట్ అవకాశాలను పొందగలు గుతాయని అన్నారు. ఈ భాగస్వామ్యంలో భాగంగా ఎంఎస్ఎంఈ లు, వ్యవసాయ వ్యాపారాలు, రైతు సంఘాలకు వ్యూహాత్మక మార్కెట్ అనుసంధానిత, ఇ కామర్స్ ఏకీకరణకు తోడ్పాటు అందించడం ద్వారా మద్దతు ఇస్తుందన్నారు. ఈ భాగస్వామ్యం రాష్ట్రంలోని చిన్న వ్యాపారాలు మరియు రైతులకు స్థిరమైన వృద్ధి, జీవనోపాధి కల్పన మరియు ఆర్థిక చేరికను అందించటం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. సాంకేతికత ఆధారిత పరిష్కారాల ద్వారా చిన్న వ్యాపారాలు రైతులకు మద్దతు ఇవ్వడం ఫ్లిప్‌కార్ట్ లక్ష్యంలో అంతర్భాగం అని, తాము దృష్టి సారించిన అత్యంత కీలకమైన ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి అన్నారు. సెర్ప్‌తో భాగస్వామ్యం చేసుకోవడం ద్వారా, వ్యవసాయ వ్యాపారాలు, గ్రామీణ వ్యాపారులకు అవసరమైన సాధనాలు, పరిజానం, డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో వారి పరిధిని విస్తరించడానికి, విజయం సాధించడానికి అవకాశాలను కల్పించడానికి తాము కట్టుబడి ఉన్నాము అని అన్నారు.

## దుబాయ్ ఇంటర్నేషనల్ ఉమెన్స్ సమ్మిట్‌లో తిరుపతి యువతి



**తిరుపతిప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్ :** దుబాంయిలో ఇటీవల మూడు రోజుల పాటు జరిగిన అంతర్జాతీయ ఉమెన్స్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ సమ్మిట్‌లో తిరుపతికి చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులు, తిరుపతి కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ భువన్ కుమార్ రెడ్డి కుమార్తె పి కృత్తికా రెడ్డి పాల్గొన్నారు. ప్రపంచవ్యాప్తంగా కోకోకోలా, మైక్రోసాఫ్ట్, అన్ లివర్, డెలాయిట్ వంటి కంపెనీలతోపాటు ఇతర కంపెనీల సీఈఓలతో వ్యాపారాల అభివృద్ధి, సక్సెస్ సాధించడం వంటి అంశాలపై కృత్తికారెడ్డి సమావేశంలో సుదీర్ఘంగా వివరించారు. సమ్మిట్ కు హాజరైన ప్రపంచవ్యాప్తంగా ఉన్న పలు కంపెనీల సీఈఓలు కృత్తికా రెడ్డి ఉపన్యాసానానికి మంత్రముగ్ధులయ్యారు. అక్కడికి వచ్చిన సీఈవోలు ప్రత్యేకంగా అభినందించారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల తరపున కృత్తికా రెడ్డి ఒక్కరే హాజరు కావడం రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలకు ఎంతో గర్వకారణం. ఈమె తిరుపతిలోని భారతీయ విద్యా భవన్‌లో పదో తరగతి వరకు చదువుకున్నారు. హైదరాబాద్‌లోని బిట్స్ పిలానిలో కంప్యూటర్ ఇంజనీరింగ్, ఎస్పీ జైన్ గ్లోబల్ మేనేజ్మెంట్, దుబాయిలో ఎంబీఏ విద్యను అభ్యసిస్తున్నారు. ఏది ఏమైనా రెండు తెలుగు రాష్ట్రాలలోని తిరుపతికి చెందిన యువతి కృత్తికా రెడ్డి ప్రపంచవ్యాప్త కంపెనీల సిఈఓల సమిట్‌లో పాల్గొని ప్రసంగించడం ఎంతో అభినందనీయమని తెలుగు రాష్ట్రాలకు చెందిన మేధావులు శాస్త్రవేత్తలు, విద్యావంతులు ప్రశంసలతో ముంచెత్తారు.

## రైతులు ప్రకృతి వ్యవసాయనిపై మొగ్గు చూపండి



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రైతులు ప్రకృతి వ్యవసాయంపై ముగ్గు చూపాలని.. డిపి య్. షణ్ముగం పిలుపునిచ్చారు. శుక్రవారం వెలుగు కార్యాలయంలో ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ అవగాహన సదస్సును రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తి స్థాయిలో రసాయనిక ఎరువుల వినియోగానికి స్వస్థి పలకాలన్నారు. ప్రకృతిలో లభించే ఆవు పేడ, మత్రము, కాషాయాలు, ఆకులు కుళ్లింప చేయడం ద్వారా నేల సారవంతం చేసి పంటలు సాగు చేయాలని కోరారు. తద్వారా భూమి ఆరోగ్యంతో పాటు, ప్రజల ఆరోగ్యం కూడా చక్కగా ఉంటుందన్నారు. ఏ గ్రేడ్ మోడల్, సూర్య మండలం, పేరటి తోటలు వంటి పంటలు తక్కువ ఖర్చుతో సాగు చేసుకోవచ్చునని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిపి య్ పట్టాభి రెడ్డి, స్రవంతి గురుమూర్తి, పశు వైద్య అధికారి డాక్టర్ జయశంకర్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీలకు రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించండి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** సబ్సిడీపై పలు పరికరాలు అందుబాటులో ఉన్నాయని వాటి కొరకు సంబంధిత రైతు సేవా కేంద్రాన్ని రైతులు సంప్రదించాలని పెద్దపంజాణి మండల వ్యవసాయ అధికారి రాఖీబా తెలిపారు. వ్యవసాయ శాఖలో ప్రస్తుతం ఎస్ఎంఏఎం పథకం క్రింద పనిముట్లు అందులో ఉన్నాయన్నారు. ట్రాక్టర్ డ్రాన్ ఇంప్లిమెంట్స్ క్రింద 6.64 లక్షల వరకు, స్ప్రేయర్లకు 1.58 లక్షల వరకు సబ్సిడీ అందుబాటులో ఉందన్నారు. పరికరాలు కావాల్సిన రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రంలో సంప్రదించాలని ఆమె కోరారు.

## విజ్ఞాన శాస్త్రంపై విద్యార్థులకు పట్టు ఉండాలి



**గుడిపాల, మేజర్‌న్యూస్:** స్థానిక సిఎన్ఆర్ పాఠశాల ప్రాంగణంలో సైన్స్ విజ్ఞాన ప్రదర్శన శుక్రవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారులు గణపతి, హసన్ భాషా మాట్లాడుతూ సైన్స్ అంటే విజ్ఞాన శాస్త్రం యొక్క ప్రాముఖ్యత మరియు దాని ఉపయోగాలను ప్రజలకు తెలియజేయడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. వైజ్ఞానిక రంగంలో తొలి నోబెల్ బహుమతి అందుకున్న వ్యక్తి సి.వి. రామన్ అన్నారు. ఇతను చిన్న వయసులోనే ఎన్నో ప్రతిష్టాత్మక పరిశోధనలు చేసి తన మేద శక్తితో భారతదేశ కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో నిలిపారు అన్నారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు నౌషద్ మాట్లాడుతూ భౌతిక శాస్త్ర సూత్రాల మీద అనేక విజ్ఞాన పరికరాలైన ఉపగ్రహాలు రాకెట్ ఇంకా ఎన్నో సైన్స్ ఉపకరణాలు పనిచేస్తాయన్నారు. ప్రాథమిక వైద్యాధికారిని సంధ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సైన్స్ కు సంబంధించిన విషయాలను తెలుసుకోవాలన్నారు విజ్ఞాన శాస్త్ర జ్ఞానాన్ని సంపాదించడం వలన గొప్ప శాస్త్రజ్ఞులు తయారవుతున్నారు. బొమ్మసముద్రం జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు శరత్ చంద్ర మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విజ్ఞాన శాస్త్రం పట్ల మంచి అవగాహనను అలవర్చుకోవాలన్నారు. విద్యార్థులు ఇష్టపడి చేసిన పని సంతృప్తినిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తయారుచేసిన విజ్ఞాన శాస్త్ర ఉపకరణాలు సందర్శించిన పలువురిని కనువిప్పు చేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ లోకేష్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఖాతుంబి, రోబోటిక్ ట్రైనర్ దీప, ప్రధానోపాధ్యాయురాలు సుధ, ఉపాధ్యాయులు హేమంత్ కుమార్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి జయంతికి కుప్పం నుంచి బయలుదేరిన భక్తులు



**కుప్పం, మేజర్‌న్యూస్:** త్రైత సిద్ధాంత ఆదికర్త, ఇందూ జ్ఞానధర్మ ప్రదాత, శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామివారి జన్మదిన వేడుకలు అయిదవ తారీఖున తాడిపత్రి దగ్గర చిన్న పొడమల గ్రామంలో గల శ్రీ కృష్ణ మందిరంలో జరుగుతాయని ఇందూజ్ఞాన వేదిక సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 4 రాష్ట్రాల నుండి స్వామి వారి జన్మదిన వేడుకలకు 20 వేల మంది హాజరవుతున్నారని రెండు వందల మందికి పైగా భక్తులు కుప్పం నుంచి తరలివెళ్తున్నామని తెలిపారు. సర్వమతాలకు సమానంగా ఆదరించి, కుల మతాలకు అతీతంగా స్వామి వారు 200 పైగా ప్రసం గాలు, త్రైత సిద్దాంతం మీద 100 గ్రంథాలు రచించి యోగీశ్వరుల స్వామివారు ఆధ్యాత్మిక చరిత్రలోనే సంచలనం సృష్టించారు అని తెలిపారు. సమస్త ప్రజలు ముక్తి పొంది పరమాత్మ లోనికి ఐక్యం కావాలంటే ఆ శ్రీకృష్ణుడు చెప్పిన భగవద్గీతనే దారి అని, ఆ కృష్ణుడు చెప్పిన భగవద్గీతకు నిజ భావాన్ని బోధిస్తున్న అనంతపురం జిల్లాలోని తాడిపత్రి చిన్నపొడమల లో గల ప్రబోధాశ్రమం (శ్రీ కృష్ణ మందిరం)కి చేరుకొని జన్మదిన సందర్భంగా ప్రదర్శించబడే స్వామి వారి ఆత్మ జ్ఞానసందేశాన్ని విని యోగ మార్గంలో మరింత ముందుకు ప్రయాణించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో లిత్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి - ఇందూ జ్ఞాన వేదిక కుప్పం, శివరాం పురం కమిటీల అధ్యక్షులు, కృష్ణ, కృష్ణమూర్తి, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణ శాఖలో నిధుల కొరత లేదు : మంత్రి పార్థసారథి

**నెల్లూరు టౌన్, మేజర్‌న్యూస్ :** గృహ నిర్మాణ కార్యక్రమంలో గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలను అధిగమించి అర్హత గల ప్రతి పేదవానికి ఇల్లు నిర్మించి ఇవ్వడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధ సారధి అన్నారు. శుక్రవారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డితో కలిసి మంత్రి పార్థసారథి టీపీ గూడూరు మండలంలోని వరిగొండ, పొదలకూరు మండలంలోని చిట్టేపల్లి తిప్ప గ్రామాల్లోని పేదల గృహ నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం జెడ్పి హాల్లో రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి, సర్వేపల్లి, కావలి ,కోవూరు, ఉదయగిరి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి, దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కాకర్ల సురేష్, నుడా చైర్మన్ శ్రీనివాసులరెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ యం డి రాజబాబు, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌లతో కలసి జిల్లాలోని గృహ నిర్మాణాల పురోగతి గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేనప్పటికీ పేదల పక్షపాతి అయిన ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణ లబ్ధిదారులకు అదనపు మొత్తాలను మంజూరు చేశామన్నారు. ఎస్సీ, బీసీలకు 50వేలు, ఎస్టీలకు 75వేలు, ఆదివాసి గిరిజనులకు లక్ష రూపాయల వంతున మంజూరు చేసామన్నారు. ప్రస్తుతమున్న అధిక ధరలను దృష్టిలో ఉంచుకొని పేద ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఆర్థిక వెసులుబాటు కల్పిస్తూ గృహ నిర్మాణ యూనిట్ కాస్ట్‌ను 1.8 లక్షల నుండి 2.5 లక్షల వరకు పెంచామన్నారు. గృహ నిర్మాణ శాఖలో ఎటువంటి నిధుల కొరత లేదని, క్రమ పద్ధతిలో ఎప్పటికప్పుడు చెల్లింపులు జరుగుతాయన్నారు. రాబోవు సంవత్సరం 2026 మార్చి ఆఖరుకు లక్ష్యంగా నిర్ణయించుకున్న గృహాలను పూర్తి చేయవలసి ఉందన్నారు. పిఎంఏవై 2లో నిర్దేశించుకున్న నిర్మాణాలను స్థానిక పరిస్థితులకు అనుగుణంగా రీ డిజైన్ చేసి పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే జల్జీవన్ మిషన్లో ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీలను అనుసంధానం చేసి త్రాగునీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. అదేవిధంగా కాలనీలలో మౌలిక సదుపాయాల కోసం నరేగా పనులలో చేరిస్తే రాష్ట్రస్థాయిలో మ్యాచింగ్ గ్రాంట్ మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో అమాయక గిరిజనులను మోసం చేసి ఇళ్ళు నిర్మించకుండానే ఆయా మొత్తాలను దిగమింగిన కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. క్రిమినల్ కేసులు పెట్టేందుకు సైతం వెనుకాడేది లేదన్నారు. అదేవిధంగా శాఖపరంగా సరైన పర్యవేక్షణ లేనందున అవకతవకులు జరిగాయన్నారు. ఇందుకు బాధ్యులైన వారిపై శాఖపర చర్యలు ఉంటాయన్నారు. తప్పు చేయని, నిజాయితీగల ఉద్యోగులకు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. అనంతరం మంత్రి రామ నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా పేదలకు గృహ నిర్మాణాలు చేసినప్పటికీ, గత ప్రభుత్వంలో గృహ నిర్మాణ కార్యక్రమంను పూర్తిగా అభాసుపాలు చేశారన్నారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్రంను భ్రష్టు పట్టించిన విధంగానే, మూడు ఆప్షన్లతో హౌసింగ్ కార్యక్రమాన్ని భ్రష్టు పట్టించారన్నారు. అనుభవం లేని కాంట్రాక్టర్లకు నిర్మాణ కార్యక్రమాలు అప్పగించడంతో అవకతవకలు జరిగాయన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఆయా శాసనసభ్యులతో మాట్లాడి అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాలను ఏమేరకు పూర్తి చేయవచ్చో పరిశీలన చేయాలన్నారు. అలాగే ఎమ్మెల్యే సోమిరెడ్డి



చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. అమాయక గిరిజనులను మోసం చేసిన అవినీతి కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం లో అసంపూర్తిగా ఉన్న ఇళ్లు 70 శాతానికి పైగా పునాదులు పనికిరాని స్థితిలో ఉన్నాయన్నారు. వాటిని ప్రత్యేక ఇంజనీర్ల బృందంతో పరిశీలన చేయించి తదనగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. విజిలెన్స్ విచారణలో తేలిన 120 కోట్ల అవినీతి సొమ్మును తిరిగి రాబట్టాలన్నారు. భవిష్యత్తులో మరెవరు ఈ విధమైన చర్యలకు పాల్పడకుండా ఉండేందుకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 2500 నిర్మాణాలకు గాను కేవలం 640 మాత్రమే పూర్తయ్యాయన్నారు. అసంపూర్తి నిర్మాణాలను తొందరగా పూర్తి చేయాలన్నారు. నియోజకవర్గంలో డెల్టా ప్రాంతం అధికంగా ఉన్నందున ప్రభుత్వ స్థలాలు అందుబాటులో లేని చోట ప్రైవేటు స్థలాలు కొనుగోలు చేయటానికి చర్యలు చేపట్టాలన్నారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. నియోజవర్గంలో 9400 మంది లబ్ధిదారులు ఇళ్లు కావాలని డిమాండ్ ఉందన్నారు. అవసరమైన వారికి రెవెన్యూ అధికారులు నిర్ణీత సమయంలో పొజిషన్ సర్టిఫికెట్లు అందజేయాలన్నారు. పీఎంఏవై 2 లోని నిబంధనలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ఐదు గ్రామాలు నుడా పరిధిలోకి రానందున దాదాపు 200 మంది లబ్ధిదారులు నష్టపోతున్నారని, జిల్లా మొత్తంలో కేవలం ఈ ఐదు గ్రామాలు పట్టణీకరణలో భాగం కాకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే గతంలో పూర్తయిన ఇంటి లబ్ధిదారుల్లో ఎస్సీ ఎస్టీ బీసీలకు నూతనంగా పెంచిన మొత్తాలను వర్తింప చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో హౌసింగ్ పీడీ వేణుగోపాల్, జడ్పీ సీఈవో విద్యా రమ, పంచాయతీ రాజ్, విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈలు అశోక్, విజయన్, వెంకటరమణ, డిఆర్‌డిఏ పీడీ నాగరాజు కుమారి, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈలు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 21న ఎన్రోల్మెంట్ డ్రైవ్‌ను విజయవంతం చేయండి

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ప్రభుత్వం ఆదేశాల మేరకు ఏప్రిల్ 21 నుండి స్పెషల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించడానికి కరపత్రాలను మండల విద్యాశాఖ అధికారులు బండి గోవిందయ్య, సిహెచ్ వెంకటసుబ్బయ్య, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏప్రిల్ 21వ తేదీ నుండి మండలంలోని ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించి విద్యార్థుల సంఖ్య పెంచుకుంటేనే ప్రభుత్వ పాఠశాలు ఉంటాయన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయ పోస్టులు కూడా ఉంటాయని లేకపోతే విద్య వ్యవస్థ కనుమరుగయ్యే పరిస్థితి ఉందన్నారు. కాబట్టి ఉపాధ్యాయులందరూ తప్పనిసరిగా ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని తెలియజేశారు.




అనంతరం ఎనిమిదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాల్లో యాక్టివ్ పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు విద్యాశాఖ అధికారుల చేతుల మీదుగా బహుమతులను పంపిణీ పంపిణీ చేశారు. తదుపరి పాఠశాల ఉపాధ్యాయులు విద్యాశాఖ అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నెల్లూరు జిల్లా చైర్మన్ కంచర్ల మధుసూదన్ రావు, విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాహుకాల పూజలు




**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దుర్గామిట్ట లోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం సందర్భంగా భక్తులు ఉదయం అధిక సంఖ్యలో విశేషంగా పాల్గొని రాహుకాల దీపాలు వెలిగించి 18 వారాలు పూర్తిచేసుకుని తదుపరి 19వ వారము 42 మంది భక్తులు రాహుకాల ఉద్యాపన పూజ కార్యక్రమంలో పాల్గొని శ్రీ అమ్మవారికి 108 నిమ్మకాయల మాల, చీర, జాకెట్టు, పసుపు కుంకుమ సమర్పించి అమ్మవారిని దర్శించి ఉచిత ప్రసాద వినియోగ పొంగలి స్వీకరించారు. అనంతరం సాయంత్రం 6.00 గంటలకు వేద పారాయణం 6.30 గంటలకు సంధ్యా మేళం 7.30 గంటలకు కుంభ హారతులు, 8.00 గంటలకు పల్లకి సేవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాలుగొనటం జరిగిందని సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్దన్ రెడ్డి తెలిపారు.

## ఏపీ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా మారెళ్ళ మల్లికార్జున

**దుత్తలూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా దుత్తలూరు మండలం బ్రహ్మేశ్వరం గ్రామానికి చెందిన మారెళ్ళ మల్లికార్జున నియమించారు. అనంతరం ఆయన మారెళ్ళ మల్లికార్జున మాట్లాడుతూ.. సంస్థ ఎదుగుదలకు ఎం



తో కష్టపడి కృషి చేస్తానని నా మీద నమ్మకంతో నన్ను జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమించిన ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కూడారి తిరుపాలుకి, కార్యదర్శి ఉదయ్ కుమార్‌కి, సౌత్ జోన్ అధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. సంస్థకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకు వస్తానని, సంస్థ సభ్యులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. అలాగే వినియోగదారులు ఎక్కడ ఏ వస్తువు కొన్న తప్పనిసరిగా బిల్లు తీసుకొని న్యాయం కోసం పోరాటం చేయవచ్చని వినియోగ దారులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.

## మంత్రి కొలుసును సత్కరించిన ఆరికట్ల

**మర్రిపాడు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార శాఖామాత్యులు కొలుసు పార్థసారథి శుక్రవారం నెల్లూరు పర్యటనకు విచ్చేసిన సందర్భంగా రాష్ట్ర



దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యలు ఆనం రామనారాయణరెడ్డి సాగర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆనం ఆధ్వర్యంలో కొలుసు పార్థసారథిని మర్రిపాడు మండల టిడిపి కన్వీనర్ ఆరికట్ల జనార్దన్ నాయుడు శాలువాతో సత్కరించారు. ఆయన వెంట మర్రిపాడు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు కూడా ఉన్నారు.

